
విలేకరులు కావలెను
ఆంధ్ర తెలంగాణ రెండు తెలుగు రాష్ట్రాలలో
జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్స్, మండల
రిపోర్టర్, కంట్రిబ్యూటర్స్, యాడ్ ఎగ్జిక్యూటివ్స్, కావలెను
తెలుగు భాషపై అవగాహన, వార్తలు రాయగల సత్తా
ఉన్న వారికి ప్రాధాన్యత ఇవ్వబడును
JBN NEWS 24/7
MOBILE : 8886090199, 9885211993,

అనంత ప్రభ
తెలుగు దిన పత్రిక



అనంతపురం
శ్రీ సత్యసాయి 5
బుధవారం 4 మార్చి 2026

# బీఎస్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా నియమితులైన చిందనూరు నాగరాజు.

అనంతపురం, మార్చి 3 (అనంత ప్రభ)
అనంతపురం బీఎస్పీ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా ఆహ్వానము తో సన్మానించారు.
బీఎస్పీ రాష్ట్ర కార్యదర్శి నుంచి రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా చిందనూరు నాగరాజు నియమించి, నియామక పత్రం అందజేసిన బిఎస్పి రాష్ట్ర అధ్యక్షులు అయిన బందెల గౌతమ్ కుమార్. బీఎస్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా నియమితులైన చిందనూరు నాగరాజు ఈరోజు ప్రధాన కార్యదర్శి హోదాలో అనంతపురం జిల్లా విచ్చేయు సందర్భంగా అనంతపురం జిల్లా బిఎస్పీ అధ్యక్షులు కాసాని నాగరాజు ఆధ్వర్యంలో ముఖ్య కార్యకర్తల సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ యొక్క సమావేశానికి జిల్లా అధ్యక్షులు కాసాని నాగరాజు అధ్యక్షతన ముఖ్య అతిథిగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి హోదాలో జిల్లాకు మొట్టమొదటిసారిగా విచ్చేసిన చిందనూరు నాగరాజు కు బీఎస్పీ క్యాడర్ ఘనంగా ఆహ్వానం పలికారు, ఆయనకు శుభాకాంక్షలు తెలియజేస్తూ సన్మానించడం జరిగింది....

ఈ కార్యక్రమానికి అనంతపురం జిల్లా నలువైపుల నుంచి అధిక సంఖ్యలో బీఎస్పీ నాయకులు, కార్యకర్తలు హాజరు కావడం జరిగింది. రాష్ట్ర క్యాడర్ నుంచి రాష్ట్ర కార్యదర్శి అంపావతిని గోవిందు, రాష్ట్ర భాయిచార కమిటీ కన్వీనర్ చంద్రమహేశ్ హాజరు కావడం విశేషం.

బిఎస్పీ జిల్లా ఉపాధ్యక్షులు వెంకటయ్య, ప్రధాన కార్యదర్శి అంకె కుళ్లాయప్ప, అడ్వైజరీ కమిటీ మెంబర్ హరిప్రసాద్, అనంతపురం నియోజకవర్గం అధ్యక్షులు జిలాన్ భాష, నరేంద్ర బాబు, నాగరత్నమ్మ రాప్తాడు, పాల్గొన్నారు.

బిఎస్పీ రాయదుర్గం నియోజకవర్గం నుంచి కృష్ణ ఇంచార్జి,
జయచంద్ర అధ్యక్షులు, పకృద్దీన్ ఉప అధ్యక్షులు, తిప్పేస్వామి కార్యదర్శి, వన్నూరుస్వామి, వెంకటేష్, తిప్పేస్వామి పాల్గొన్నారు....

మరీ ముఖ్యంగా చిందనూరు నాగరాజు ప్రధాన కార్యదర్శి అయిన సందర్భంగా జిల్లాలో ఆయనను అభిమానించే స్నేహితులు, సన్నిహితులు, ఆయనతో పాటు ఉద్యమాల్లో కలిసి పనిచేసిన చాలామంది ప్రజాసంఘం నాయకులు, సామాజిక ఉద్యమ నేతలు, మైనార్టీ నాయకులు, మరీ ముఖ్యంగా వైశ్య సామాజిక వర్గానికి సంబంధించిన వైశ్య నాయకులు అధిక సంఖ్యలో పాల్గొని ఆయనను పూల మాలలు, శాలువాలతో, బుకేలతో, మహనీయుల చిత్రపటాలు అందజేసి శుభాకాంక్షలు తెలియజేస్తూ ఘనంగా సన్మానించారు.... తరువాత కార్యక్రమాన్ని ఉద్దేశించి ప్రసంగిస్తూ బీఎస్పీ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా చిందనూరు నాగరాజును నియమించడం తమకు ఎంతో సంతోషాన్నిచ్చిందని, పార్టీకి చిందనూరు నాగరాజు చేసిన సేవలను గుర్తించి, ఆయనపై నమ్మకం ఉంచి అత్యంత కీలకమైన బాధ్యతలు ఆయనకు అప్పగించడం చాలా గొప్ప పరిమాణం అని కొనియాడారు. ఈ కీలక బాధ్యతలు అందించడం మేము అందరూ ఆహ్వానిస్తున్నామని, పార్టీ బలోపేతానికి కచ్చితంగా తమ వంతు కృషి చేస్తామని, చిందనూరు నాగరాజు నాయకత్వాన్ని బలపరుస్తూ, పార్టీని బలోపేతం చేస్తామని, బెహెన్ కుమారి మాయావతి కల్పించిన ఇలాంటి అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని, పార్టీ కోసం తమ వంతు సహాయ సహకారాలు అందించడంతోపాటు, పార్టీ వైపు ఇంకా చాలా మంది వచ్చే విధంగా, పార్టీతో కలిసి పని చేసే విధంగా తామందరం ఎప్పుడు సిద్ధంగా ఉంటామని, తమ యొక్క అభిప్రాయాన్ని తెలియజేశారు. అదేవిధంగా ప్రజా సంఘ నాయకులు సామాజిక ఉద్యమ నాయకులు మైనారిటీ నాయకులు వైశ్య సామాజిక వర్గ నాయకులు మాట్లాడుతూ చిందనూరు నాగరాజు చేసిన కృషికి, సేవకు, పార్టీ గుర్తించి ఆయనకు అత్యంత కీలకమైన బాధ్యతలు అందించడం చాలా గొప్ప విష-




యమని బహుజన సమాజ్ పార్టీ చాలా గొప్ప పార్టీ అని ఇలాంటి గొప్ప జాతీయ పార్టీలో వైశ్యులకు ప్రధాన కార్యదర్శి గా నియమించిన బిఎస్పీ జాతీయ అధ్యక్షురాలు మరియు ఉత్తరప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి బెహెన్ కుమారి మాయావతికి మరియు జాతీయ కో ఆర్డినేటర్లకు, రాష్ట్ర కోఆర్డినేటర్లకు, మరీ ముఖ్యంగా రాష్ట్ర అధ్యక్షులు బందెల గౌతమ్ కుమార్ కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

కార్యక్రమంలో ముఖ్య అతిథిగా బిఎస్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గా చిందనూరు నాగరాజు మాట్లాడుతూ నాపైన నమ్మకంతో నన్ను బిఎస్పీ రాష్ట్ర అధ్యక్షులు బందెల గౌతమ్ కుమార్ బెహెన్ కుమారి మాయావతి ఆదేశాల అనుసారం రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా నియమించినందుకు నిజాయితీగా, నిబద్ధతగా పార్టీ కోసం పని చేస్తానని, పార్టీ బలోపేతానికి తాను శాయశక్తుల కృషి చేస్తానని, అంతేకాకుండా రాబోవు స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ గెలిచే విధంగా కచ్చితంగా జడ్పిటిసిలు, ఎంపీటీసీలు, సర్పంచులు, వార్డు మెంబర్లు, కార్పొరేటర్లు కచ్చితంగా గెలిపించి తీరుతానని తెలియజేశారు . ముఖ్యంగా ఈ రోజు బహుజన నాయకులు ఈ కార్యక్రమానికి విచ్చేసి చిన్న నూరు నాగరాజు గారి నాయకత్వాన్ని బలపరుస్తామని బహుజన సమాజ్ పార్టీని బలపరుస్తామని బహుజన్ సమాజ్ పార్టీకి ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ సంఘాలు అండదండగా ఉంటాయని తెలియజేసిన ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ సంఘాల నాయకులకు ఆయన పదే పదే ప్రత్యేక కృతజ్ఞతలు చెప్పడం జరిగింది ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ సంఘాల నాయకులు ఎంతోమంది బాబా సాహెబ్అంబేద్కర్ ఆలోచన విధానానికి కట్టుబడి ఇతర పార్టీలతో మమేకం కాకుండా బహుజన సిద్ధాంతాన్ని అనుసరిస్తూ ఎన్నో సంవత్సరాలుగా బాబా సాహెబ్ అంబేద్కర్ ఆలోచన విధానాన్ని కొనసాగిస్తున్న సంఘాల నాయకులు ఈరోజు రావడం బహుజన్ సమాజ్ పార్టీని బలోపేతానికి కృషి చేస్తామని మాట్లాడడం నాకు ఎంతో సంతోషంగా ఉందని ఆయన తెలిపారు.అందరిని కలుపుకొని బహుజన్ సమాజ్ పార్టీ బలోపేతానికి కృషి చేస్తామని తెలియజేస్తున్నాం ముఖ్యంగా బహుజన సిద్ధాంతానికి కట్టుబడిన నాయకులకు పదేపదే ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేసిన చిందనూరు నాగరాజు.

ఈ యొక్క కార్యక్రమంలో పాల్గొన్న బిఎస్పీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు మరీ ముఖ్యంగా యువకులు, ఉద్యోగసంఘాల నాయకులు, బాంసెఫ్ నాయకులు, ప్రజా సంఘాల నాయకులు, సామాజిక ఉద్యమ నాయకులు, మైనారిటీ నాయకులు వైశ్య సామాజిక వర్గానికి చెందిన నాయకులు, మహిళా నాయకురాల్లు అందరికీ పేరుపేరునా ధన్యవాదాలు ప్రత్యేక జై భీమ్ లు తెలియజేశారు.

# అనంతపురం జిల్లాలో తాగునీటి & సెప్టేజ్ అభివృద్ధికి రూ.736.27 కోట్ల నిధులు మంజూరు.!




అనంతపురం, మార్చి 3 (అనంత ప్రభ)
మాన్య ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు గారి విజ్ఞప్తి మేరకు ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ గారి సహకారంతో
అనంతపురం జిల్లాలోని పట్టణ స్థానిక సంస్థల పరిధిలో తాగునీటి సరఫరా మరియు సెప్టేజ్ పథకాల అమలుకు కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన అమృత్ 2.0 మరియు ఏఐఐబి పథకాల కింద రూ.736.27 కోట్ల నిధులు మంజూరయ్యాయని ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ తెలియజేశారు.

జిల్లాలోని అనంతపురం, తాడిపత్రి, గుంతకల్లు, రాయదుర్గం, గుత్తి మరియు కళ్యాణదుర్గం పట్టణాలకు కలిపి మొత్తం రూ.736.27 కోట్లు వ్యయంతో తాగునీటి సరఫరా మరియు సెప్టేజ్ అభివృద్ధి పనులు చేపట్టనున్నారు.

పథకాల వివరాలు:
అమృత్ 2.0 కింద రూ.305.60 కోట్లు మంజూరయ్యాయి.
ఏఐఐబి కింద రూ.430.67 కోట్లు మంజూరయ్యాయి.

పట్టణాల వారీగా ముఖ్య ప్రాజెక్ట్ వ్యయాలు:

అనంతపురం -- రూ.107.71 కోట్లులి
తాడిపత్రి -- రూ.77.35 కోట్లులి
గుంతకల్లు -- రూ.42.12 కోట్లులి
రాయదుర్గం -- రూ.78.42 కోట్లులి
గుత్తి -- రూ.250.93 కోట్లులి
కళ్యాణదుర్గం -- రూ.179.74 కోట్లులి

ఈ ప్రాజెక్టుల ద్వారా పట్టణాలలో శుద్ధమైన తాగునీటి సరఫరా మెరుగుపడటంతో పాటు మురుగు నీటి నిర్వహణ వ్యవస్థను సమర్థవంతంగా అభివృద్ధి చేయనున్నారు.

పనుల పురోగతి:

ఏప్రిల్ 2026 నుండి పనులు ప్రారంభం కానున్నాయని తెలిపారు.
అనంతపురం జిల్లాలో మౌలిక వసతుల అభివృద్ధికి, ప్రజలకు శుద్ధమైన తాగునీరు అందించేందుకు ఈ ప్రాజెక్టులు మైలురాయిగా నిలుస్తాయని ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ తెలిపారు.

జిల్లాలోని అన్ని పట్టణాల్లో సమగ్ర అభివృద్ధి లక్ష్యంగా కేంద్ర ప్రభుత్వ సహకారంతో ఈ పనులు వేగవంతంగా పూర్తి చేయడానికి ఈ ప్రభుత్వం కట్టుబడి ఉందని పేర్కొన్నారు

# వైభవంగా శ్రీ మలోబుల లక్ష్మి నరసింహస్వామి రథోత్సవం

- రథోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే పరిటాల సునీతమ్మ
- ఘన స్వాగతం పలికిన ఆలయ అర్చకులు, ప్రజలు
- అవాంఛనీయ సంఘటనలు జరగకుండా భద్రతా ఏర్పట్లలో ఎస్సై గౌతమ్




ఆత్మకూరు, మార్చి 3 (అనంత ప్రభ)
రాప్తాడు నియోజకవర్గం ఆత్మకూరు మండల పరిదిలోని వై. కొత్తపల్లి సమీపంలోని కొండల్లో వెలిసిన మలహోబుల శ్రీ లక్ష్మీనరసింహస్వామి రథోత్సవాన్ని మంగళవారం సాయంత్రం లాగాల్సిన స్వామివారి రథాన్ని చంద్రగ్రహణం కారణంగా ఉదయం 11:45 నిమిషాల సమయానికి శ్రీ లక్ష్మీ నరసింహస్వామి రథోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించారు. దేవదాయ శాఖ అధికారుల ఆహ్వానం మేరకు ముఖ్య అతిథులుగా హాజరైన ఎమ్మెల్యే పరిటాల సునీతమ్మకు ఆలయం కార్యనిర్వహణ అధికారి దాస్ అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. అనంతరం ఎమ్మెల్యే సునీతమ్మ శ్రీలక్ష్మీనరసింహస్వామి భూదేవిలకు పట్టు వస్త్రాలు సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించి రథాన్ని లాగారు. ఈ రథోత్సవ సమయంలో భక్తులు తాకిడి ఎక్కువ ఉండటంతో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఆత్మకూరు ఎస్ఐ గౌతమ్ కుమార్ భద్రత ఏర్పాట్లు పర్యవేక్షించారు. తేరు సందర్భంగా నలుమూలల నుండి వచ్చిన భక్తులు స్వామివారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు. అదేవిధంగా భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా ఆలయ కార్య నిర్వహణ అధికారి దాస్
మౌలిక ఏర్పాట్లను( విద్యుత్ తాగునీరు, నీడ టెంట్లను) ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ శ్రీనివాసులు, వికలాంగుల సంస్థ రాష్ట్ర చైర్మన్ గడుపుటి నారాయణస్వామి, హిందూపురం పార్లమెంట్ అధికారి ప్రతినిధి శశాంక్ బాబు, పి.యాలేరు సొసైటీ అధ్యక్షుడు కృష్ణమోహన్ చౌదరి, బీసీ సెల్ నాయకుడు రాజా రమేష్, పంపనూరు సుబ్రహ్మణ్యేశ్వర స్వామి ఆలయ కమిటీ చైర్మన్ వేణుగోపాల్ రెడ్డి, శ్రీరామ్ రెడ్డి, కందుల ఓబుళపతి, ఓబుళపతి, శివ జయశంకర్, ఉమాపతి, మురళి, ఓబుల పతి, పద్మావతి, వై.
కొత్తపల్లి పంపనూరు గ్రామస్తులతో పాటు జిల్లా నలుమూలల నుంచి భక్తుల హాజరై రథోత్సవంలో పాల్గొన్నారు.

# యాడికిలో ఘనంగా శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి కళ్యాణోత్సవం, రథోత్సవం



యాడికి, మార్చి 3 (అనంత ప్రభ)
యాడికి మండల కేంద్రంలోని శ్రీ లక్ష్మీ భూదేవి సమేత చెన్నకేశవ స్వామి కళ్యాణోత్సవం, రథోత్సవం కనుల పండుగగా భక్తుల సమక్షంలో ఘనంగా నిర్వహించబడింది. మంగళవారం చంద్రగ్రహణం కారణంగా ఆలయ అర్చకులు, గ్రామ పెద్దలు, భక్తుల సమన్వయంతో స్వామివారి కళ్యాణోత్సవాన్ని బ్రహ్మముహూర్తంలో ఉదయం 3 గంటలకు అంగరంగ వైభవంగా నిర్వహించారు.
అనంతరం ఉదయం 4 గంటల సమయంలో రథం వద్ద హోమాది కార్యక్రమాలు శాస్త్రోక్తంగా నిర్వహించారు. పలు సేవా సంఘాలు స్వామివారి రథానికి గజమాలలు సమర్పించి రథాన్ని అందంగా అలంకరించాయి. ఉదయం సుమారు 7 గంటల సమయంలో రథోత్సవం ప్రారంభమై గ్రామంలోని పురవీధుల గుండా వేలాది మంది భక్తుల మధ్య భక్తిశ్రద్ధలతో కొనసాగింది. గోవిందా, కేశవా అంటూ నినాదాలు చేస్తూ భక్తులు రథాన్ని లాగుతూ స్వామివారికి తమ భక్తిని చాటుకున్నారు. గ్రామ పెద్దలు, ఆలయ కమిటీ సభ్యులు, పోలీసు ఉన్నతాధికారుల పర్యవేక్షణలో మధ్యాహ్నం 12 గంటల 30 నిమిషాలకు రథం యథాస్థానానికి చేర్చబడింది. ఈ సందర్భంగా ఆలయ కమిటీ మరియు గ్రామ పెద్దల ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించబడింది. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా తాడిపత్రి ఏఎస్పీ రోహిత్ కుమార్ చౌదరి ఆదేశాల మేరకు యాడికి సీఐ శ్రీనివాసులు తమ సిబ్బందితో గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ వేలూరు రంగయ్య, గొర్తి రుద్రమనాయుడు, దడియాల ఆది, విశ్వనాథ్, గుండా నారాయణస్వామి, జనసేన మండల కన్వీనర్ కోడి సునీల్ కుమార్, బీజేపీ మండల కన్వీనర్ వద్ది రాజశేఖర్, ఆలయ కమిటీ సభ్యులు, అధికారులు, గ్రామ పెద్దలు మరియు భారీ సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.



# కళ్యాణదుర్గం మట్టిలో విరిసిన ఆణిముత్యానికి చేయూత అందించిన ఇన్ఫినిటీ చారిటబుల్ ట్రస్ట్ సభ్యులు

కళ్యాణదుర్గం, మార్చి 3(అనంత ప్రభ)
కష్టాలు మనిషిని కుంగదీయవు, కొత్త దారిని చూపిస్తాయని నిరూపించింది కళ్యాణదుర్గం మండలం వర్లీ గ్రామానికి చెందిన కురుబ సహాన . పేదరికం, తండ్రి లేని లోటు, శారీరక వైకల్యం.. ఇవేవీ ఆమె ఆశయానికి అడ్డుకట్ట వేయలేకపోయాయి. నేడు పారా బ్యాడ్మింటన్ విభాగంలో జాతీయ స్థాయికి ఎంపికై తన గ్రామానికి, జిల్లాకు గర్వకారణంగా నిలిచింది.

కురుబ సహాన విజయ ప్రస్థానం

గత నెల ఫిబ్రవరి 25, 26 తేదీల్లో విజయనగరంలో 'పారా స్పోర్ట్స్ అసోసియేషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్' ఆధ్వర్యంలో నిర్వహించిన రాష్ట్ర స్థాయి బ్యాడ్మింటన్ పోటీల్లో సహాన అద్భుత ప్రదర్శన కనబరిచింది. ప్రత్యర్థులను చిత్తు చేస్తూ విజయం సాధించి, భువనేశ్వర్‌లో జరగనున్న 7వ జాతీయ పారా బ్యాడ్మింటన్ పోటీలకు అర్హత సాధించింది. ఈ క్రీడలు మార్చి 6 నుండి 11వ తేదీ వరకు నిర్వహించబడతాయి.
కన్నీటి వెనుక పోరాటం
వర్లి గ్రామానికి చెందిన సహాన నేపథ్యం ఎందరికో స్ఫూర్తిదాయకం. చిన్నతనంలోనే తండ్రిని కోల్పోయిన సహానను, ఆమె తల్లి కూలి పనులు చేస్తూ అతి కష్టం మీద చదివిస్తోంది. కుటుంబ ఆర్థిక పరిస్థితులు అంతంత మాత్రంగానే ఉన్నప్పటికీ, సహాన తన క్రీడా కలలను వదులుకోలేదు.అయితే ఈనెల 6తేదీ నుండి 11వరకు జరిగే జాతీయ స్థాయి పారా స్పోర్ట్స్ క్రీడా పోటీలకు వెళ్లేందుకు ఇబ్బంది పడుతున్న క్రీడాకారిణికి ఇన్ఫినిటీ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ బద్దే నాయక్ గారు చేయూత అందించారు.




చేయూతనిచ్చిన ఇన్ఫినిటీ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ బద్దే నాయక్ గారు

కళ్యాణదుర్గం మండలం వర్లీ గ్రామానికి చెందిన క్రీడాకారిణి కురుబ సహాన భువనేశ్వర్‌లో జరిగే జాతీయ పోటీలకు వెళ్ళడానికి ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న సహాన పరిస్థితిని చూసి వర్లి గ్రామస్తులు చొరవ తీసుకున్నారు. వారి విజ్ఞప్తి మేరకు ఇన్ఫినిటీ చారిటబుల్ ట్రస్ట్ తక్షణమే స్పందించింది. ట్రస్ట్ తరపున రూ.10,000 /- రూపాయల ఆర్థిక సాయాన్ని అందజేసి, సహానను ఘనంగా సన్మానించారు.
"సహాన వంటి ప్రతిభావంతులు ఆర్థిక కారణాల వల్ల వెనకబడకూడదు. ఆమె జాతీయ స్థాయిలో విజయం సాధించి రాష్ట్రానికి కీర్తి తేవాలని ఆకాంక్షిస్తున్నాం."
--- ఇన్ఫినిటీ చారిటబుల్ ట్రస్ట్ ప్రతినిధులు
సహాన భువనేశ్వర్‌లో జరిగే జాతీయ పోటీల్లో రాణించి, బంగారు పతకంతో తిరిగి రావాలని మనమందరం కోరుకుందాం!

# హోలీ కానుకగా బంజారాలకు మిక్సీలు పంపిణీ చేసిన ఎమ్మెల్యే అమిలినేని

కళ్యాణదుర్గం, మార్చి 3(అనంత ప్రభ)
బంజారాలు అత్యంత ప్రత్యేకంగా, ప్రతిష్టాత్మకంగా జరుపుకునే హోలీ పండుగను పురస్కరించుకుని కళ్యాణదుర్గం ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు గారు తాండాలలో నివసిస్తున్న ప్రతి ఇంటికి పండుగ మరింత సంతోషంగా జరుపుకోవాలనే ఉద్దేశ్యంతో కానుకగ తన స్వంత నిధులలు 21,30,000 లక్షల రూపాయలతో 710 మిక్సీలను పంపిణీ చేశారు..నేడు నియోజకవర్గంలోని కళ్యాణదుర్గం మండలంలోని ఎగువ తాండా, దిగువతాండా, లక్ష్మీపురంతాండా గ్రామాలలో ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు గారి సోదరుడు అమిలినేని ఎర్రిస్వామి గారు, సర్పంచులు రామ్మోహన్, లాల్ కృష్ణ, మార్కెట్ యార్డు డైరెక్టర్ ధను నాయక్, క్లస్టర్ ఇంచార్జ్ లు ఉమేష్, భోగేష్, వాలేనాయక్ లతో కలసి మిక్సీలను పంపిణీ చేయగా, కంబదూరు మండలం చెవిటి వంక తాండాలో టీడీపీ నాయకుడు దేవినేని ధర్మతేజ గారు మండల కన్వీనర్ శివన్న, సీనియర్ నాయకుడు గాజుల శ్రీరాములు, నాగరాజు, స్థానిక నాయకులతో కలసి కానుకలను అందజేయగా, కుందుర్పి మండలం ఎస్ మల్లాపురం గ్రామంలో నాగభూషణ చౌదరి, రాజేష్, మండల కన్వీనర్ ధనుంజయ, రాఘవేంద్ర బాబు,



## పోలీస్ అధికారులకు ప్రజాప్రతినిధుల సత్కారం



యాడికి, మార్చి 3 (అనంత ప్రభ )

యాడికి మండల కేంద్రంలోని శ్రీ శివలక్ష్మీ చెన్నకేశవ స్వామి వారి రథోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించారు. స్వామివారి రథం పురవీధుల గుండా విహరిస్తూ కనుల పండుగగా నిలిచింది. ఈ రథోత్సవ కార్యక్రమాలలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేపట్టారు. తాడపత్రి ఏఎస్పీ రోహిత్ కుమార్ చౌదరి ఆదేశాల మేరకు, యాడికి సీఐ శ్రీనివాసులు పోలీసు సిబ్బంది అనుక్షణం పర్యవేక్షిస్తూ గట్టి బందోబస్తు నిర్వహించారు. రథోత్సవం ప్రశాంతంగా ముగియడానికి పోలీసులు చేసిన కృషిని భక్తులు, గ్రామ ప్రజలు ప్రశంసించారు. ఈ సందర్భంగా మాజీ ఎంపీపీ వేలూరు రంగయ్య, గొర్తి రుద్రమ నాయుడు, విశ్వనాథ్ తదితరులు పోలీసు అధికారులను మరియు సిబ్బందిని శాలువాలు, మెమెంటోలు అందజేసి సత్కరించారు. భద్రతా ఏర్పాట్లు సమర్ధవంతంగా నిర్వహించినందుకు కృతజ్ఞతలు తెలిపారు

## చవ్వా గోపాల్ రెడ్డి ఆధ్వర్యంలో అన్నదానం



యాడికి మార్చి 3 (అనంత ప్రభ)

యాడికి మండల కేంద్రంలోని శ్రీ శివలక్ష్మి చెన్నకేశవ స్వామి రథోత్సవం సందర్భంగా మంగళవారం భక్తుల కోసం విస్తృత సా-ధయిలో అన్నదాన కార్యక్రమం నిర్వహించబడింది. క్లాస్ వన్ కాంట్రాక్టర్, టిడిపి సీనియర్ నాయకులు చవ్వా గోపాల్ రెడ్డి మరియు ఆయన కుమారుడు చవ్వా విష్ణువర్ధన్ రెడ్డి ఆధ్వర్యంలో చవ్వా అనుచర బృందం ఈ సేవా కార్యక్రమాన్ని చేపట్టింది.

తిరునాలకు భారీగా తరలివచ్చిన వేలాదిమంది భక్తులకు అన్నప్రసాదం వడ్డించారు. ఈ కార్యక్రమం ప్రారంభానికి ముందు స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, అనంతరం భక్తులకు భోజన వితరణ చేపట్టారు. ఈ కార్యక్రమంలో చీమలవాగుపల్లె సత్య, గండికోట లక్ష్మణ్, బద్దెల రాముడు, మాజీ సర్పంచ్ రామకృష్ణ, మార్కే రామాంజనేయులు, నరసింహులు తదితరులు పాల్గొని సేవా కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. చవ్వా గోపాల్ రెడ్డి కుటుంబ సభ్యులను మరియు నిర్వాహకులను స్థానికులు అభినందించారు

## శ్రీ చెన్నకేశవ స్వామి కళ్యాణ మహోత్సవంలో పాల్గొన్న బాలా రమేష్ బాబు



యాడి,కి మార్చి 3 (అనంత ప్రభ)

యాడికి మండల కేంద్రంలోని శ్రీ శివలక్ష్మి చెన్నకేశవ స్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా మంగళవారం శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి వారి కళ్యాణ మహోత్సవం అత్యంత వైభవంగా నిర్వహించబడింది. వేదపండితుల మంత్రోచ్చారణల నడుమ సంప్రదాయబద్ధంగా నిర్వహించిన ఈ దివ్య కళ్యాణ వేడుక భక్తులకు కనులపండుగగా నిలిచింది. ఈ కార్యక్రమంలో యాడికి మండల వైఎస్ఆర్సిపి సీనియర్ నాయకులు బాలా రమేష్ బాబు పాల్గొని స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అర్చకులు బాలా రమేష్ బాబును సత్కరించి తీర్థప్రసాదాలు అందజేశా-రు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బ్రహ్మోత్సవాలు భక్తుల ఐక్యతకు, గ్రామాభివృద్ధికి దోహదపడతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, పార్టీ నాయకులు భక్తులు పాల్గొన్నారు

## స్వామి వారి రథోత్సవంలో పాల్గొన్న బొంబాయి రమేష్ నాయుడు



యాడికి, మార్చి 3 (అనంత ప్రభ)

యాడికి మండల కేంద్రంలోని శ్రీ శివలక్ష్మీ చెన్నకేశవ స్వామి ఆలయంలో స్వామి వారి కళ్యాణం అంగరంగ వైభవంగా జరిగింది. కళ్యాణ మహోత్సవం అనంతరం పురవీధుల గుండా ఘనంగా నిర్వహించిన రథోత్సవ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి స్టేట్ ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ మెంబెర్ బొంబాయి రమేష్ నాయుడు స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, రథోత్సవంలో భక్తులతో కలిసి పాల్గొన్నారు. ఆయనతో పాటు కుమారులు కృష్ణ కళ్యాణ్ బాబు, ఉపేంద్ర నాయుడు, మరియు ఉపసర్పంచ్ కాసా చంద్రమోహన్, వెంకటనాయుడు, తదితర వైసీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు




## బ్రహ్మోత్సవాల్లో సహకరించిన అందరికీ కృతజ్ఞతలు
## --- మాజీ ఎంపీపీ వేలూరు రంగయ్య



యాడికి, మార్చి 3(అనంత ప్రభ)

యాడికి మండల కేంద్రంలో వైభవంగా నిర్వహించిన శ్రీ శివలక్ష్మి చెన్నకేశవ స్వామి వారి కళ్యాణ మహోత్సవం మరియు రథోత్సవం కార్యక్రమాలు భక్తుల సహకారం, ఆశీస్సులతో విజయవంతంగా ముగిసినట్లు మాజీ ఎంపీపీ వేలూరు రంగయ్య తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బ్రహ్మోత్సవాల్లో భాగంగా మంగళవారం జరిగిన స్వామివారి కళ్యాణోత్సవం, రథోత్సవం కార్యక్రమాలు భక్తి శ్రద్ధల మధ్య అత్యంత ఘనంగా నిర్వహించబడినట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమాల విజయవంతానికి తమ వంతు సహకారం అందించిన భక్తులు, గ్రామ ప్రజలు, పోలీస్ శాఖ అధికారులు, సిబ్బంది, మీడియా ప్రతినిధులు, గ్రామ పెద్దలు, నిర్వాహక కమిటీ సభ్యులందరికీ హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు. శాంతి భద్రతల మధ్య ఎలాంటి అంతరాయాలు లేకుండా బ్రహ్మోత్సవాలు విజయవంతం కావడానికి కృషి చేసిన ప్రతి ఒక్కరికీ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. సమన్వయంతో, భక్తి భావంతో నిర్వహించిన ఈ మహోత్సవాలు గ్రామానికి ఆధ్యాత్మిక వాతావరణాన్ని మరింత పెంపొందించాయని అన్నారు. శ్రీ శివలక్ష్మి చెన్నకేశవ స్వామి దివ్య ఆశీస్సులు ఎల్లప్పుడూ ప్రజలందరిపై ఉండాలని ఆకాంక్షించారు

## సి. వి. ఆర్. ఛానల్ రిపోర్టర్ఎర్రిస్వామికి రిపోర్టర్ల ఆర్థిక సహాయం




అనంతపురం, మార్చి 3 (అనంత ప్రభ)

అనంతపురం టౌన్ సివిఆర్ రిపోర్టర్ (కేశవ తమ్ముడు)... ఎర్రిస్వామికి ఉదయం హార్ట్ స్ట్రోక్ రావటంతో మార్క్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. ఉదయం 4 గంటల సమయంలో గుండెపోటు రావడంతో హుటాహుటిన సాయి నగర్ లో ఉన్న మార్కు ఆసుపత్రికి తీసుకువచ్చారు. అత్యవసర పరిస్థితుల్లో ఆపరేషన్ చేసి 2 స్టంట్ లు వేశారు. ప్రస్తుతం ఆరోగ్యం నిలకడగానే ఉంది. అనంతపురం టౌన్ ఏపీ ఎస్ యూ యూనియన్, టౌన్ రిపోర్టర్లు కలిసి రూ. 20 వేల వరకు ఆర్థిక సహాయం అందించారు. మార్క్ ఆసుపత్రిలో ఎర్రిస్వామి భార్య సంధ్య కు మంగళవారం అందించారు. కష్టకాలంలో ఎర్రిస్వామికి అండగా నిలిచిన రిపోర్టర్ లందరికీ సంధ్య గారు కృతజ్ఞతలు తెలిపారు. నిత్యం జర్నలిస్టు వృత్తిలో ఉంటూ మిత్రులకు, బంధువులకు, సహాయ సహకారాలు అందిస్తూ అందరిలో కలిసిపోయి సంతోషంగా జీవిస్తున్న ఎర్రిస్వామికి ఇలాంటి పరిస్థితి రావడం బాధాకరం. అయినప్పటికీ మనమందరం ఎర్రిస్వామికి అండగా ఉండాలని కోరుకుంటున్నాను.... వారం రోజులపాటు ఆసుపత్రిలోనే ఉండి చికిత్స చేయించుకోవాలని వైద్యులు సూచించారు. వీలున్న తోటి జర్నలిస్టులు మిత్రులు, బంధువులు ఎంతో కొంత సహాయం అందిస్తే మరింత భరోసా కల్పించిన వారమవుతామని ఆశిస్తున్నాను.... సహాయం చేయాలనుకునేవారు... ఎర్రిస్వామి భార్య సంధ్య ఫోన్ పే నెంబర్ :

## జెసి ఫ్యామిలీ మరియు భక్తుల సహకారంతో ఘనంగా స్వామివారి బ్రహ్మోత్సవాలు



యాడికి, మార్చి 3 (అనంత ప్రభ )

యాడికి మండల కేంద్రంలో నిర్వహించిన శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి బ్రహ్మోత్సవాలు అత్యంత ఘనంగా, భక్తిశ్రద్ధలతో విజయవంతంగా ముగిశాయి. ఉత్సవాల నిర్వహణలో తాడిపత్రి మున్సిపల్ చైర్మన్ జేసీ ప్రభాకర్ రెడ్డి మరియు ఎమ్మెల్యే జేసీ అస్మిత్ రెడ్డి గారి ప్రోత్సాహం, మార్గదర్శకత్వం ప్రధాన పాత్ర పోషించాయని జెసి కుటుంబ అభిమాని విశ్వనాథ్ జెసి ఫ్యామిలీకి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా విశ్వనాథ్ మాట్లాడుతూ బ్రహ్మోత్సవాల్లో నిర్వహించిన క్రీడా కార్యక్రమాలు మరియు ఇతర సేవా కార్యక్రమాలలో సహకారం అందించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు. గ్రామ పెద్దలు, మండల నాయకులు, యువత, మహిళలు సహా ప్రజలందరూ ఉత్సాహంగా పాల్గొని ఉత్సవాలను విజయవంతం చేశారు. ఈ ఏడాది చంద్రగ్రహణం కారణంగా మధ్యాహ్నం ఒంటిగంట లోపు రథాన్ని గూటికి చేర్చాల్సిన సవాల్‌ను ప్రతిష్టాత్మకంగా తీసుకుని, భక్తుల సమన్వయంతో అర్ధగంట ముందుగానే పూర్తి చేయడం విశేషంగా నిలిచింది. రథోత్సవాన్ని అనుకున్న సమయానికి ముందే విజయవంతంగా నిర్వహించడం ద్వారా యాడికి చరిత్రలో ఒక అరుదైన ఘట్టంగా నిలిచింది. ఈ విజయానికి సహకరించిన పోలీస్ అధికారులకు, ముఖ్యంగా సీఐ శ్రీనివాసులుకి, ఇతర సిబ్బందికి, మండల నాయకులకు మరియు ప్రతి ఒక్క భక్తునికి పేరుపేరునా శిరస్సు వంచి కృతజ్ఞతలు తెలిపారు

## విజయవాడలో అంగన్వాడీల అక్రమ అరెస్టులను ఖండించాలి
## -- కూటమి ప్రభుత్వం వెంటనే వేతనాలు పెంచాలి:సిఐటీయు



ఆదోని, మార్చి 3(అనంత ప్రభ)

అంగన్వాడీ వర్కర్స్ యూనియన్ (సిఐటియు) ఆధ్వర్యంలో

ఈరోజు మున్సిపల్ గ్రౌండ్ నుండి పొట్టి శ్రీరాములు విగ్రహం వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం బీమా సర్కిల్ వద్ద రాస్తారోకో చేపట్టి, అక్రమంగా అరెస్టు చేసిన అంగన్వాడీలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. తర్వాత టూ టౌన్ సీఐకి వినతిపత్రం సమర్పించారు.

ఈ కార్యక్రమంలో అంగన్వాడీ వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి కే. వెంకటమ్మ, రిజ్వానా సర్వోజమ్మ, సిఐటియు అధ్యక్షుడు పి.ఎస్. గోపాల్, కార్యదర్శి జె. రామాంజనేయులు, తిప్పన్నా, వీరారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ఎన్నికల ముందు కూటమి ప్రభుత్వం తెలంగాణ కంటే అధిక వేతనాలు ఇస్తామని హామీ ఇచ్చిందని, రెండు సంవత్సరాలు గడిచినా అమలు చేయలేదని విమర్శించారు. పలుమార్లు ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లినా స్పందన లేకపోవడంతో మార్చి 2న "చలో విజయవాడ" మహాధర్నాకు పిలుపునిచ్చామని తెలిపారు. అయితే సమస్యలు పరిష్కరించకుండా అక్రమ అరెస్టులు చేసి నిర్బంధించడం తీవ్రంగా ఖండించారు.

అంగన్వాడీలకు కనీస వేతనం నెలకు రూ. 26,000 చెల్లించాలని, సంక్షేమ పథకాలు అమలు చేయాలని, ఈపీఎఫ్, ఇన్సూరెన్స్ సౌకర్యాలు కల్పించాలని, అదనపు ప్రభుత్వ యాప్‌లను రద్దు చేయాలని డిమాండ్ చేశారు.

ఈ కార్యక్రమంలో అంగన్వాడీ లీడర్లు రిజ్వానా, లలిత, కరుణ, విజయలక్ష్మి, వెంకటలక్ష్మి, లక్ష్మీదేవి తదితరులు పాల్గొన్నారు.

## బ్రహ్మోత్సవాల సందర్భంగా వైద్య శిబిరం




యాడికి, మార్చి 3 (అనంత ప్రభ)

యాడికిలోని శ్రీ లక్ష్మి చెన్నకేశవ స్వామి రథోత్సవం సందర్భంగా యాడికి ప్రభుత్వ ప్రాథమిక వైద్య సిబ్బంది వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ ఈ బి దేవి ఆదేశాల మేరకు యాడికి మెడికల్ ఆఫీసర్లు డాక్టర్ పరమేశ్వర్, డాక్టర్ సాయి సుమంత్ రెడ్డి ఆధ్వర్యంలో ఈ మెడికల్ క్యాంపు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి భారీగా తరలివచ్చిన భక్తుల ఆరోగ్య పరిరక్షణ దృష్ట్యా ప్రత్యేక ఏర్పాట్లు చేపట్టారు. ఈ శిబిరంలో తాడిపత్రి మలేరియా సబ్ యూనిట్ ఆఫీసర్ శ్రీనివాసులు పాల్గొని ప్రజలకు వ్యక్తిగత పరిశుభ్రత, పరిసరాల పరిశుభ్రతపై అవగాహన కల్పించారు. అలాగే స్వల్ప అనారోగ్య సమస్యలతో వచ్చిన భక్తులకు అవసరమైన మాత్రలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎం.పి.హెచ్.ఎఫ్ స్వర్ణలత, ఏఎన్ఎంలు విజయలక్ష్మి, లక్ష్మీ, ఎం.ఎల్.హెచ్.పి వరలక్ష్మి, సబిహా, ఆశా కార్యకర్తలు మహబూబ్ బి, సుజాత, సాధకుని, మరియమ్మ తదితరులు పాల్గొన్నారు

## అంగన్వాడీల అక్రమ అరెస్టులకు నిరసన సీఐటీయు.




పుట్టపర్తి, మార్చి 3(అనంత ప్రభ)

శ్రీ సత్యసాయి జిల్లా పుట్టపర్తి గణేష్ సర్కిల్ లో అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ ( సిఐటియు) ఆధ్వర్యంలో మంగళవారం అక్రమ అరెస్టులపై నిరసన తెలియజేయడం జరిగింది ఈ సందర్భంగా రాష్ట్ర సీఐటీయు ఉపాధ్యక్షులు ఓబులు మాట్లాడుతూ అంగన్వాడీల అక్రమ అరెస్టులను త్రివ్రంగా ఖండించారు పెరిగిన ధరలకు అనుగుణంగా అంగన్వాడీలకు జీతాలు పెంచాలని, పది సంవత్సరాల క్రితమే సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చిన విధంగా కనీస వేతనాలు అమలు చేయాలని, ప్రమోషన్ ఇవ్వకుండా మిగిలిపోయిన మినీ వర్కర్లను మెయిన్ వర్కర్లుగా మార్చాలని, వేతనంతో కూడిన మెడికల్ లీవులు, అంగన్వాడీలకు సంక్షేమ పథకాలు అమలు చేయాలని ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలు వెంటనే నెరవేర్చాలని లేని పక్షంలో కూటమి ప్రభుత్వానికి తగినగుణపాఠం చెబుతాము అలాగే అంగన్వాడీలకు మూడు ట్రేడ్ యూనియన్ల మద్దత్తుతో ప్రభుత్వనికి బుద్ధి వచ్చే విదంగా చేస్తాము అని అన్నారు, ఈ కార్యక్రమలో సీఐటీయు జిల్లా కార్యదర్శి పైపల్లి గంగాధర్ మాట్లాడుచు కూటమి ప్రభుత్వం అంగన్వాడీలను తెల్లవారుజామున అరెస్ట్ చేయడన్ని ఖండిచారు ప్రతి పక్షం లో ఉన్నప్పుడు అంగన్వాడీ లు 42.రోజులు ధర్నా చేస్తా అ ధర్నా లో వే-ంము అధికారం లోకి వస్తేనే మీ సమస్యలు పరిష్కరిస్తాము అని అన్నారు ఇప్పుడు అధికారంలోకి వచ్చిన తరువాత కనీసం ఆడవాళ్లు అనే మానవత్వం లేకుండా అంగన్వాడీ లను భయభ్రాంతులకు గురిచేస్తున్నారు అని అన్నారు ఈ కార్యక్రమం లో అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా అధ్యక్ష, సుజాత, మణెమ్మ, షర్మిల, మరియు వ్య,కా,స. అధ్యక్షులు సాకే వెంకటేష్, సత్యసాయి వాటర్ సప్లై యూనియన్ నాయకులు మధు, శ్రీరాములు, ×ఖీఖ నాయకులు ఓబులేసు, తిరుపాలు, మున్సిపల్ యూనియన్ నాయకులు రమేష్ రమణ, సివిల్ సప్లై యూనియన్ నాయకులు దాస్, ఆఫీస్ కార్యదర్శి సిద్దు, అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు




## ఉద్యమ గాయకుడు మేలన్న కుటుంబానికి ఆదోని జిల్లా సాధన జేఏసీ నుంచి రూ.5,000 ఆర్థిక సహాయం



ఆదోని, మార్చి 3(అనంత ప్రభ)

ఆదోని జిల్లా సాధన జాయింట్ యాక్షన్ కమిటీ (జేఏసీ) ఆధ్వర్యంలో కొనసాగుతున్న 108వ రిలే నిరాహార దీక్షల సందర్భంగా, ఉద్యమ గాయకుడు మేలన్న ఆకస్మిక మరణం పట్ల తీవ్ర సంతాపం వ్యక్తం చేస్తూ ఆయన కుటుంబానికి రూ.5,000 ఆర్థిక సహాయం అందజేశారు. అనంతరం మృతదేహానికి నివాళులు అర్పించి కుటుంబ సభ్యులకు పరామర్శ తెలిపారు.

ఆదోని ప్రాంతంలో సరైన వైద్య సదుపాయాలు లేని కారణంగా ఎన్నో అమూల్యమైన ప్రాణాలు కోల్పోతున్నామనే ఆవేదనను జేఏసీ నాయకులు వ్యక్తం చేశారు. కర్నూలు పశ్చిమ ప్రాంతమైన ఆదోనిలో జనాభా అధికంగా ఉన్నప్పటికీ, ప్రభుత్వ వైద్యశాలలో నాణ్యమైన వైద్యం అందక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. హోసూరు గ్రామం నుంచి వైద్యం కోసం వచ్చిన ఒక రోగికి అత్యవసర స్కాన్ సదుపాయం అందక ప్రాణాలు కోల్పోయిన ఘటన బాధాకరమని తెలిపారు. ఖరీదైన ఇంజక్షన్లు, పరికరాలు ఉన్నప్పటికీ వాటిని వినియోగించకుండా కర్నూలుకు రిఫర్ చేయడం దురదృష్టకరమని విమర్శించారు. ఆదోని ప్రాంతంలోని ఐదు నియోజకవర్గాలు --- ఆలూరు, పత్తికొండ, ఎమ్మిగనూరు, మంత్రాలయం, ఆదోని --- ఇవన్నీ ఆదోనిని కేంద్రంగా తీసుకుని ప్రత్యేక జిల్లాగా ప్రకటించాలని ప్రజల డిమాండ్ పెరుగుతోందని జేఏసీ వెల్లడించింది. జిల్లా కేంద్రంగా ప్రకటిస్తే నాణ్యమైన వైద్యం, ఉన్నత విద్యాసంస్థలు, పరిశ్రమల స్థాపనకు దారితీస్తుందని, వలసలను నివారించవచ్చని అభిప్రాయపడ్డారు. ఉద్యమ గాయకుడు మేలన్న తన గానంతో ఆదోని జిల్లా ఉద్యమానికి విశేష చైతన్యం తీసుకువచ్చారని గుర్తుచేసుకున్నారు. ఆయన మరణం ఉద్యమానికి తీరని లోటని పేర్కొన్నారు. ప్రభుత్వం బాధ్యత వహిస్తూ ఆయన కుటుంబానికి కనీసం రూ.10 లక్షల ఆర్థిక సహాయం అందించాలని డిమాండ్ చేశారు. కూటమి ప్రభుత్వం తక్షణమే ఆదోని జిల్లాను ప్రకటించాలని, లేదంటే ప్రజల్లో ఆగ్రహం మరింత పెరిగే అవకాశం ఉందని హెచ్చరించారు. ఈ 108వ రిలే నిరాహార దీక్షలో బూదెప్ప, రామాంజనేయులు, పి.ఎస్. వీరేష్, కుమార్ (వైఎస్సార్ నగర్), వీరేష్ దత్తు తదితరులు దీక్షలో పాల్గొన్నారు. కార్యక్రమంలో ఆదోని జిల్లా సాధన జేఏసీ నాయకులు టీ. వీరేష్, పగడాల కోదండ, వై.పి. నాగరాజు, గోవిందు, బండారి హనుమంతు, గుమ్మాల బాలస్వామి, రామచంద్రయ్య, సుభాష్ చంద్రబోస్, సుజ్ఞానమ్మ, జగన్, మలిగే రామలింగయ్య తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు

AP 4PG 4 - 3- 2026 WEDNESDAY qxp_Layout 1 03-03-2026 10:36 PM Page 3



## ఆదోనిలో దొంగల హల్చల్
## ఒకే రోజు మూడు కాలనీల్లో వరుస దోపిడీలు ప్రజల్లో భయాందోళనలు!

ఆదోని, మార్చి 3(అనంత ప్రభ)

ఆదోని పట్టణంలో దొంగలు మరింత రెచ్చిపోయారు. త్రీ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని పలు కాలనీల్లో ఒకే రోజు వరుసగా దోపిడీలు జరగడం పట్టణ ప్రజలను తీవ్ర భయాందోళనలకు గురిచేసింది. నగదు, బంగారం, వెండి వస్తువులను లక్ష్యంగా చేసుకుని దుండగులు చోరీలకు పాల్పడిన ఘటనలు ఆందోళన కలిగిస్తున్నాయి. కత్తి ఆంజనేయులు కాలనీలో భారీ చోరీ కత్తి ఆంజనేయులు కాలనీలో నివాసముంటున్న రాము అనే బ్యాంక్ ఉద్యోగి ఇంట్లో దొంగలు చొరబడ్డారు. కుటుంబ సభ్యులు బయటకు వెళ్లిన సమయంలో బీరువా పగులగొట్టి హాస్పిటల్‌లో తండ్రి ఆపరేషన్ కోసం తీసుకొచ్చిన డబ్బును అపహరించారు. ఈ ఘటనలో సుమారు రూ. 1,50,000 నగదు, 6 గ్రాముల బంగారం, 30 తులాల వెండి వస్తువులు దొంగిలించినట్లు బాధితుడు వాపోయాడు. ఆపరేషన్ కోసం సేకరించిన డబ్బు దొంగిలించడంతో కుటుంబ సభ్యులు తీవ్ర మనస్తాపానికి గురయ్యారు. పద్మావతి నగర్‌లో మరో దోపిడీ అదే రోజు పద్మావతి నగర్‌లో రాజు



అనే వ్యక్తి ఇంట్లోకి ప్రవేశించిన దుండగులు రూ. 20,000 నగదు, 2 గ్రాముల బంగారం ఎత్తుకెళ్లినట్లు సమాచారం. ఇంటి తలుపులు బలవంతంగా తెరిచి చోరీ చేసినట్లు పోలీసులు అనుమానిస్తున్నారు.

సాయి నగర్‌లో చోరీ యత్నం విఫలం సాయి నగర్ కాలనీలో కూడా దొంగలు చోరీకి ప్రయత్నించినప్పటికీ, స్థానికులు అప్రమత్తంగా ఉండటంతో అది విఫలమైనట్లు తెలుస్తోంది. అయితే ఈ ఘటనలతో మొత్తం పట్టణం అప్రవత్తమైంది. ప్రజల్లో ఆందోళన

ఒకే రోజు మూడు ప్రాంతాల్లో దోపిడీలు జరగడంతో పట్టణ ప్రజలు ఒక్కసారిగా ఉలిక్కిపడ్డారు. రాత్రి వేళల్లో భద్రతపై సందేహాలు వ్యక్తమవుతున్నాయి. కాలనీల్లో గస్తీ పెంచాలని, సీసీ కెమెరాల ఏర్పాటును వేగవంతం చేయాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

పోలీసులు రంగంలోకి

సమాచారం అందుకున్న త్రీ టౌన్ పోలీసులు బాధితుల ఫిర్యాదుల మేరకు కేసులు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. సీసీ కెమెరా ఫుటేజీలను పరిశీలిస్తూ, అనుమానితుల కదలికలపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసినట్లు సమాచారం. త్వరలోనే నిందితులను పట్టుకుంటామని పోలీసులు తెలిపారు.

పట్టణంలో వరుస చోరీలు జరగడం నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, అనుమానాస్పద వ్యక్తులు కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని అధికారులు సూచిస్తున్నారు

ఈ కార్యక్రమంలో అంగన్వాడీ లీడర్లు రిజ్వానా, లలిత, కరుణ, విజయలక్ష్మి, వెంకటలక్ష్మి, లక్ష్మీదేవి తదితరులు పాల్గొన్నారు.

## ఆదోని జిల్లా ఏర్పాటు చేయాలి -- ఇంద్రనగర్‌లో జేఏసీ గళమెత్తిన ప్రచారం

ఆదోని, మార్చి 3(అనంత ప్రభ)

ఆదోని జిల్లా సాధన లక్ష్యంగా ఆదోని పట్టణంలోని ఇంద్రనగర్‌లో జాయింట్ యాక్షన్ కమిటీ (జేఏసీ) ఆధ్వర్యంలో విస్తృత ప్రచార కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఎమ్మార్పీఎస్ మాజీ పట్టణ అధ్యక్షులు, ప్రస్తుత టౌన్ ఇంచార్జ్ మా దాస్ జగన్ నాయకత్వంలో జరిగిన ఈ కార్యక్రమానికి స్థానిక ప్రజలు, యువత, మహిళలు విశేషంగా హాజరై మద్దతు తెలిపారు.

ఇంటింటికీ వెళ్లి ప్రజలకు పత్రికలు పంచుతూ, ఆదోని జిల్లాగా ఏర్పడాల్సిన అవసరాన్ని నాయకులు వివరించారు. ఈ సందర్భంగా జేఏసీ ముఖ్య నాయకులు పగిడాల కోదండ, గోవింద్, బండారి హనుమంతు, సుజ్ఞానమ్మ, సుభాష్ చంద్ర, గుమ్మల బాలస్వామి, మా దాస్ జగన్, నరేష్, వై.పి. రాజు,



రామదాస్ మాట్లాడుతూ --- ఆదోని జిల్లా సాధన ప్రాంత అభివృద్ధికి కీలకమని పేర్కొన్నారు.

ఆదోని జిల్లాగా మారితే పరిపాలన ప్రజలకు మరింత చేరువ అవుతుందని, విద్యా సంస్థలు, ప్రభుత్వ ఆసుపత్రులు, ఉపాధి అవకాశాలు పెరుగుతాయని తెలిపారు. రైతులు, కార్మికులు, చిన్న వ్యాపారులు నేరుగా జిల్లా కేంద్రంలోనే సమస్యలు పరిష్కరించుకునే అవకాశం ఉంటుందని అన్నారు. యువత భవిష్యత్తు దృష్ట్యా జిల్లా ఏర్పాటు అత్యవసరమని స్పష్టం చేశారు.

ఈ కార్యక్రమంలో పరమేష్, చిన్న నరసప్ప, నాగరాజ్, హనుమంతు, సద్దాం హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమం మొత్తం "జై ఆదోని -- జై ఆదోని జిల్లా" నినాదాలతో మార్మోగింది.

ఆదోని జిల్లా సాధన వరకు తమ పోరాటం ఆగదని జేఏసీ నాయకులు స్పష్టం చేశారు









## డయాబెటిస్ ఉందా? అయితే పచ్చి మామిడిని తినడం ప్రారంభించండి



వేసవి వచ్చిందంటే మార్కెట్లో మామిడికాయలు, మామిడి పండ్లు సందడి చేస్తాయి. భారతదేశంలో ప్రజలు అత్యంతగా ఇష్టపడే పండ్లలో మామిడి పండ్లు కూడా ఒకటి. దీనిలో విటమిన్లు, మినరల్స్ డైటరీ ఫైబర్ పుష్కలంగా ఉంటాయి. కాబట్టి ఆరోగ్యానికి చాలా మంచిది. మండుతున్న వేసవి తాపాన్ని తట్టుకోవడానికి ఈ పోషకాలన్నీ అవసరం. ఎక్కువ మంది మామిడి పండ్లను తినడానికి ఆసక్తి చూపిస్తారు కానీ, పచ్చి మామిడికాయను తినడానికి ఇష్టపడరు. కానీ పచ్చిమామిడిని తినడం కూడా చాలా అవసరం. ఇది శరీరానికి శీతలీకరణాన్ని అందిస్తుంది. వేడి నుంచి తట్టుకునే శక్తిని ఇస్తుంది. దీనిలో విటమిన్ సి పుష్కలంగా ఉంటుంది. కాబట్టి రోగనిరోధక శక్తిని పెంపొందించడంలో ముందుంటుంది. వేసవిలో వచ్చే వ్యాధులకు వ్యతిరేకంగా పోరాడడానికి శరీరానికి శక్తిని ఇస్తుంది. పచ్చి మామిడికాయలో క్యాలరీలు చాలా తక్కువగా ఉంటాయి. కాబట్టి బరువు పెరుగుతామనే భయం అవసరం లేదు.

దయాబెటిస్ ఉంటే...

మధుమేహంతో బాధపడే రోగులు సీజనల్‌గా దొరికే పచ్చి మామిడికాయల్ని తినడం చాలా అవసరం. దీన్ని తినడం వల్ల రక్తంలో చక్కెర స్థాయిలు అదుపులో ఉంటాయి. తద్వారా దయాబెటిస్ రోగం అదుపులో ఉంటుంది. రక్తంలో చక్కెర స్థాయిలను సమతుల్యం చేయడంలోనూ, తగ్గించడంలోనూ పచ్చి మామిడికాయ చాలా సహకరిస్తాయి. కాబట్టి వేసవిలో ప్రతిరోజూ పచ్చిమామిడి ముక్కలను తినడం అవసరం.

పచ్చిమామిడి కాయలు తినడం వల్ల మనకు కావాల్సిన రోజువారి విటమిన్ %ూ%లో 10 శాతం ఇది అందిస్తుంది. ఆరోగ్యకరమైన రోగనిరోధక వ్యవస్థకు ఇది చాలా అవసరం. దీనిలో విటమిన్ సి పుష్కలంగా ఉంటుంది. మామిడిపండ్లలో మెగ్నీషియం, పొటాషియం అధికంగా ఉంటాయి. ఇది రక్తప్రసరణ సవ్యంగా జరగడానికి అవసరం. రక్తప్రసరణ సవ్యంగా జరగడం వల్ల గుండె ఆరోగ్యం బాగుంటుంది. ఈ పోషకాలు రక్తనాళాలు విశ్రాంతి తీసుకోవడానికి కూడా సహాయపడతాయి. అధిక రక్తపోటు రాకుండా అడ్డుకుంటాయి. తక్కువ రక్తపోటు ఉండటం వల్ల గుండెకు మంచిది. ఈ పచ్చి మామిడికాయలో మాంగిఫెరిన్ అని యాక్సిడెంట్ ఉంటుంది. ఇది గుండెకు ఎంతో మేలు చేస్తుంది.

పచ్చి మామిడికాయలో ఒత్తిడిని తగ్గించే పాలీఫెనాల్స్ ఉంటాయి. ఇవి క్యాన్సర్ నిరోధక లక్షణాలను కలిగి ఉంటాయి. పచ్చి మామిడికాయ తినడం వల్ల లుకేమియా, పెద్ద పేగు, ఊపిరితిత్తులు, ప్రొస్టేట్, రొమ్ము వంటి క్యాన్సర్లు రాకుండా ఇది అడ్డుకుంటుంది. పచ్చి మామిడి కాయని ఈ రోజు నుంచే తినడం అలవాటు చేసుకోండి.

## వేసవిలో ఎటువంటి రోగాన్నైనా తగ్గించే అద్భుతమైన హోమ్ రెమిడీస్‌చూడండి

వేసవిలో శరీరం అనేక సవాళ్ళని ఎదుర్కోవాల్సి వస్తుంది. ఉష్ణోగ్రత, డీహైడ్రేషన్, హీట్ స్ట్రోక్ వంటి అనేక రకాల సమస్యలకు దారితీస్తుంది. వడదెబ్బ, వేడి దద్దుర్లు సాధారణ సమస్యలు. వీటికి తోడు శ్వాసకోశ సమస్యలు తీవ్రమవుతాయి. వేసవి కారణంగా చెమట రూపంలో సోడియం, పొటాషియం వంటి అవసరమైన పోషకాలు క్షీణించిపోతాయి. ఈ సమస్యలను ఎదుర్కోవడానికి హైడ్రేట్ గా ఉండటం, కాటన్ వస్త్రాలు ధరించడం, పీక్ అవర్స్ లో ఎండకు దూరంగా ఉండటం వంటి జాగ్రత్తలు తీసుకోవడం చాలా ముఖ్యం. ఎక్కువ మంది ఈ టైమ్ లో జీర్ణక్రియ, చర్మం సమస్యలు, కాలానుగుణ ఫ్లూ, ఇన్ఫెక్షన్స్ బారిన పడుతూ ఉంటారు. వాటిని ఎదుర్కోవాలంటే సమతుల్య ఆహారం తీసుకోవాలి. అటువంటి సమస్యలను పరిష్కరించగలిగే వంటింటి చిట్కాలు మీ కోసం..

అసిడిటీ కోసం లవంగం

అసిడిటీ సమస్య ఉన్నప్పుడల్లా ఒక లవంగం ముక్కని తీసుకుని చప్పరించండి. లవంగంలో ఉండే సహజ నూనె వల్ల అసిడిటీ సమస్యని తగ్గించడంలో సహాయపడుతుంది.

దగ్గు తగ్గించేందుకు ఖర్జూరాలు

పొడి దగ్గుతో బాధపడుతుంటే మీరు రెమిడీని ప్రయత్నించవచ్చు. 6 ఖర్జూరాలు తీసుకుని అర లీటరు పాలలో 25 నిమిషాల పాటు తక్కువ మంట మీద మరిగించాలి. పాలు బాగా మరిగిన తర్వాత స్టవ్ ఆఫ్ చేసుకుని చల్లారనివ్వాలి. ఈ మిశ్రమాన్ని రోజుకి కనీసం మూడు సార్లు తీసుకుంటే మంచిది.

మైగ్రేన్ కోసం యాపిల్

రోజుకొక యాపిల్ తింటే డాక్టర్ కి దూరంగా ఉండవచ్చని అందరూ చెప్తుంటారు. మైగ్రేన్ నొప్పిని తగ్గించడంలో యాపిల్ సహాయపడుతుంది. అయితే దీన్ని ఖాళీ కడుపుతో మాత్రమే తినాలి.

మొటిమలు తగ్గించే దోసకాయ

దోసకాయలో నీరు సమృద్ధిగా ఉంటుంది. ఖనిజాలు, విటమిన్లతో లోడ్ చేయబడి ఉంటాయి. ఇది చర్మానికి మేలు చేస్తుంది. తురిమిన దోసకాయని మెడ, మొహం, కళ్ళపై అప్లై చేసుకోవచ్చు. ఇది మొటిమలు, బ్లాక్ హెడ్స్ ని తొలగించడంలో సహాయపడుతుంది.

దగ్గుకి తులసి

అధిక వేడి కారణంగా చాలా మందికి వేసవిలో వేడి జలుబు చేస్తుంది. దీన్ని తగ్గించుకునేందుకు తులసి చక్కని హోమ్ రెమిడీ. వెల్లుల్లి రసం, తేనె సమాన పరిమాణంలో తీసుకుని అందులో తులసి రసాన్ని కలపాలి. ఈ మిశ్రమాన్ని రోజుకి మూడు సార్లు తీసుకుంటే దగ్గుని తగ్గిస్తుంది.

అల్సర్ కి తులసి ఆకులు

తులసిలో ఎన్నో ఔషధ గుణాలు ఉన్నాయి. ఆయుర్వేదంలో ఎన్నో సంవత్సరాలుగా ఉపయోగిస్తున్నారు. ఇందులో యాంటాసిడ్ గుణాలు ఉన్నాయి. రోజుకి కొన్ని తులసి ఆకులు నమిలి మింగితే మంచిది. గ్యాస్ ఉబ్బరం, కడుపులో మంట, అల్సర్లు ఏర్పడకుండా నిరోధించేందుకు సహాయపడుతుంది. ఆహారాన్ని సులభంగా జీర్ణం చేయడంలో దోహదపడుతుంది.



## తేనెలో ఇవి కలిపి రాస్తే నల్ల మచ్చలు మాయం అవుతాయ్..!



తేనెలో అందరికీ అందుబాటులో ఉండేదే. దీనిలో ఔషధ గుణాలు ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయి. తేనెలో క్యాల్షియం, ఐరన్, సోడియం, ఫాస్ఫరస్, సల్ఫర్, పొటాషియం, విటమిన్ సి, బి వంటి పోషకాలు మెండుగా ఉంటాయి. తేనె ఆరోగ్యాన్ని రక్షంచడానికే కాదు.. సౌందర్య సంరక్షణకు సహాయపడుతుంది. తేనెలోని యాంటీఇన్ఫ్లమేటరీ, యాంటీ బ్యాక్టీరియల్ గుణాలు.. చర్మ సంరక్షణకు మేలు చేస్తాయి. సూర్యరశ్మి, హార్మోన్ల మార్పుల, వృద్ధాప్యం కారణంగా.. చాలా మంది మహిళలు డార్క్ స్పాట్స్‌తో బాధపడుతుంటూ ఉంటారు. తేనె నల్ల మచ్చలను తేలికపరచి.. చర్మం రంగుతో సమం చేయడానికి సహాయపడుతుంది. మీరు నల్ల మచ్చలతో బాధపడుతుంటే.. ఈ ఐదు ఫేస్ మాస్క్ మీకు సహాయపడతాయి.

తేనె, నిమ్మరసం ఫేస్ మాస్క్..

ని మ్మరసం వంటి నేచురల్ స్కిన్ లైట్నర్స్ చర్మంపై డార్క్ స్పాట్స్‌ను తగ్గించడంలో సహాయపడుంది. ఈ ఫేస్ మాస్క్‌ను తయారు చేయడానికి ఒక టేబుల్ స్పూన్ తేనె, ఒక టేబుల్ స్పూన్ ఫ్రెష్ లెమన్ జ్యూస్ మిక్స్ చేయండి. ఈ మిశ్రమాన్ని మీ ముఖానికి అప్లై చేసిన తర్వాత.. 15 నుంచి 20 నిమిషాల పాటు ఆరనివ్వండి. ఆ తర్వత గోరువెచ్చని నీళ్లతో ముఖం శుభ్రం చేసుకోండి. ఇలా వారానికి ఒకసారి చేస్తే.. మంచి రిజల్ట్స్ ఉంటాయి.

తేనె, పసుపు ఫేస్ మాస్క్..

పసుపులోని యాంటీ ఇన్ఫ్లమేటరీ, యాంటీఆక్సిడెంట్ గుణాలు మంటను తగ్గిస్తాయి, చర్మ సమస్యలను నయం చేస్తాయి. ఈ ఫేస్ మాస్క్ చేయడానికి ఒక టేబుల్ స్పూన్ తేనెకు చిటికెడు పసుపు పొడి కలిపి మిశ్రమాన్ని తయారు చేయండి. ఆ తర్వాత ముఖానికి అప్లై చేసి.. 10 – 15 నిమిషాల పాటు ఆరనివ్వండి. ఆ తర్వత గోరువెచ్చని నీళ్లతో ముఖాన్ని శుభ్రం చేసుకోండి. ఇలా వారానికి రెండు సార్లు చేస్తే.. ముఖంపై నల్లటి మచ్చలు తొలగుతాయి.

తేనె, దాల్చిన చెక్క ఫేస్ మాస్క్..

దాల్చినచెక్కలో యాంటీమైక్రోబయల్ లక్షణాలు ఉంటాయి. మొటిమలతో బాధపడేవారికి దాల్చిన మంచి మెడిసిన్ అనొచ్చు. అంతేకాకుండా, రక్త ప్రసరణను మెరుగుపరచి.. డార్క్ స్పాట్స్‌ను తగ్గిస్తుంది. ఈ ఫేస్ మాస్క్ తయార చేయడానికి ఒక టేబుల్ స్పూన్ తేనెలో చిటికెడు దాల్చిన చెక్క పొడి వేసి.. మిక్స్ చేయండి. ఈ మిశ్రమాన్ని మీ ముఖానికి అప్లై చేసి 10 నుంచి 15 నిమిషాల పాటు ఆరనివ్వండి. మంచి రిజలట్స్ కోసం వారానికి రెండు సార్లు అప్లై చేయండి.

తేనె, బొప్పాయి ఫేస్ మాస్క్..

బొప్పాయిలో పపైన్ అనే ఎంజైమ్ ఉంటుంది, ఇది చర్మాన్ని ఎక్స్‌ఫోలియేట్ చేయడానికి, డార్క్ స్పాట్స్ రూపాన్ని తగ్గించడానికి సహాయపడుతుంది. పండిన బొప్పాయి గుజ్జు ఒక టేబుల్ స్పూన్ తీసుకుని, దానిలో తేనె కలిపి మెత్తని పేస్ట్‌లా తయారు చేసుకోండి. ఈ మిశ్మాన్ని ముఖానికి అప్లై చేసి.. 15 – 20 నిమిషాల పాటు ఆరనివ్వండి. ఆ తర్వాత గోరువెచ్చని నీళ్లతో ముఖం శుభ్రం చేసుకోండి. మంచి రిజల్ట్స్ కోసం.. వారానికి ఒక సారి ఈ మాస్క్ అప్లై చేసుకోండి.

తేనె, కలబంద ఫేస్ మాస్క్..

కలబందలోని యాంటీ ఇన్ఫ్లమేటరీ లక్షణాలు డార్క్ స్పాట్స్‌తో సంబంధం ఉన్న ఎరుపు, మంటను తగ్గిస్తాయి. దీనిలో చర్మానికి పోషణ ఇచ్చే.. విటమిన్లు, మినరల్స్ ఉంటాయి. ఒక టేబుల్ స్పూన్ తేనె, 1 టేబుల్ స్పూన్ కలబంద గుజ్జు మిక్స్ చేసి పేస్ట్‌లా చేయండి. ఈ మిశ్రమాన్ని ముఖానికి అప్లై చేసి.. 15 నిమిషాల పాటు ఆరనివ్వండి. ఇలా వారానికి రెండుసార్లు చేస్తే.. డార్క్ స్పాట్స్ మాయం అవుతాయి.

AP 4PG 4 - 3- 2026 WEDNESDAY qxp_Layout 1 03-03-2026 10:36 PM Page 4



# 250 ఏళ్ల కంపెనీకి బ్రాండ్ అంబాసిడర్‌గా శ్రీలీల.. రెమ్యునరేషన్ ఎన్ని కోట్లంటే?





కర్ణాటక రాష్ట్ర ప్రభుత్వానికి చెందిన మైసూర్ శాండల్ సోప్‌కు స్టార్ హీరోయిన్ తమన్నా భాటియాను బ్రాండ్ అంబాసిడర్‌గా నియమించడంపై కన్నడ సీమ రగిలిపోతోన్న సంగతి తెలిసిందే. దాదాపు 6.2 కోట్ల పారితోషికంతో తమన్నాకు ఈ బాధ్యతను కట్టబెట్టింది సిద్ధరామయ్య ప్రభుత్వం. అయితే కర్ణాటకలో ఎంతో మంది ప్రముఖులు, ప్రతిభావంతులు ఉండగా పరాయి రాష్ట్రానికి చెందిన నటిని మైసూర్ శాండల్‌కు బ్రాండ్ అంబాసిడర్‌గా నియమించడం వివాదానికి దారి తీసింది. కర్ణాటక సంఘాలు, పార్టీలు, ప్రముఖులు ప్రభుత్వ తీరును తప్పుబడుతున్నారు. ఈ క్రమంలో కర్ణాటకకి చెందిన యువ కథానాయిక శ్రీలీల అదిరిపోయే ఆఫర్ అందుకున్నారు. ఈ వివరాల్లోకి వెళితే..

చేతినిండా సినిమాలతో శ్రీలీల బిజీ ప్రస్తుతం టాలీవుడ్‌లో బిజీగా ఉన్న హీరోయిన్ ఎవరంటే ఖచ్చితంగా వినిపించే పేరు శ్రీలీల. ధమాకాతో లైమ్ లైట్‌లోకి వచ్చిన ఈ ముద్దుగుమ్మ ఆ తర్వాత భగవంత్ కేసరి, గుంటూరు కారం వంటి భారీ బడ్జెట్ సినిమాల్లో అవకాశాలు దక్కించుకుంది. ఇక పుష్ప 2లో కిస్సిక్ సాంగ్‌తో దేశాన్ని ఊపేసి నేషనల్ వైడ్ పాపులర్ అయ్యింది. అందం, అభినయం, డ్యాన్స్‌తో క్రేజీ ఆఫర్లు పట్టేస్తోంది. చాలా చిన్న వయసులోనే బాలీవుడ్ ఆఫర్ కూడా అందుకోవడంతో శ్రీలీల అదృష్టంపై సీనియర్ హీరోయిన్లు, అప్ కమింగ్ హీరోయిన్లు అసూయ పడుతున్నారు. ఏళ్లుగా నిరీక్షిస్తున్న తమ వల్ల కానిది శ్రీలీల ఈజీగా సాధిస్తోందని కుళ్లుకుంటున్నారు.

ఆషికి 3తో బాలీవుడ్‌లోకి బాలీవుడ్ స్టార్ హీరో కార్తీక్ ఆర్యన్ సరసన ఆషికి 3 అనే సినిమా ద్వారా బాలీవుడ్‌లో అడుగుపెడుతున్నారు శ్రీలీల. అనురాగ్ బసు ఈ చిత్రానికి దర్శకుడు. దీపావళి కానుకగా ఈ సినిమాను ప్రేక్షకుల ముందుకు తీసుకురావాలని మేకర్స్ భావిస్తున్నారు. దీనిలో భాగంగా శరవేగంగా సినిమాను పరుగులు పెట్టిస్తున్నాడు అనురాగ్. అయితే అషికి 3 ఇంకా సెట్స్ మీద ఉండగానే శ్రీలీల హిందీలో మరో ఆఫర్ అందుకున్నట్లుగా వార్తలు వస్తున్నాయి. మరో స్టార్ హీరో సిద్ధార్థ్ మల్హోత్రా సరసన శ్రీలీల ఆడిపడనుందట. ఆనంద్ ఎల్ రాయ్ ఈ సినిమాను నిర్మిస్తుండగా.. రాజ్ సాండియాలా దర్శకత్వం వహిస్తారని బీటౌన్ టాక్. అయితే దీనిపై అధికారిక ప్రకటన వెలువడాల్సి ఉంది. ఇక తెలుగులో జూనియర్, మాస్ జాతర, లెనిన్, తమిళంలో పరాశక్తి సినిమాలలో శ్రీలీల నటిస్తున్నారు.

టాప్ బ్రాండ్స్‌కు అంబాసిడర్‌గా సినిమా హిట్, ఫ్లాపులతో సంబంధం లేకుండా శ్రీలీల వరుస అవకాశాలు అందుకుంటున్నారు. ఇక బ్రాండ్ అండార్స్‌మెంట్స్‌తోనూ ఈ ముద్దుగుమ్మ భారీగా సంపాదిస్తోందట. న్యాడ్ స్కిన్ కేర్, అమృత గ్రూప్, ప్రెస్టో వుమెన్స్ వేర్, నీరూస్ తదితర బ్రాండ్స్‌కు శ్రీలీల అంబాసిడర్‌గా వ్యవహరిస్తున్నారు. తాజాగా శ్రీలీల అండార్స్‌మెంట్స్ కెరీర్‌లోనే మైల్ స్టోన్ అనదగ్గ ఆఫర్ వచ్చింది.

శ్రీలీలతో యూకే కంపెనీ డీల్ పర్సనల్ కేర్, కాస్మోటిక్స్, ఫ్రాగ్‌రెన్సెస్ విభాగంలో ప్రపంచంలోని అగ్రగామి సంస్థల్లో ఒకటైన యార్డ్లే లండన్‌కు బ్రాండ్ అంబాసిడర్‌గా ఎంపికయ్యారు. లండన్ కేంద్రంగా పనిచేస్తున్న ఈ కంపెనీకి దాదాపు 255 ఏళ్ల చరిత్ర ఉండగా.. ప్రపంచంలోని అత్యంత పురాతన కంపెనీల్లో ఒకటిగా యార్డ్లేకు పేరుంది. 2009లో యార్డ్లేను భారత కార్పొరేట్ దిగ్గజం విప్రో ఎంటర్‌ప్రైజెస్ కొనుగోలు చేసింది. ఇంతటి చరిత్ర కలిగిన ఈ సంస్థలోని ఫ్రాగ్‌రెన్సెస్ విభాగానికి గాను భారత్‌లో శ్రీలీల ప్రమోట్ చేయనుండటం విశేషం.

పారితోషికం ఎంతంటే? అయితే ఇందుకు గాను శ్రీలీల ఎంత మొత్తంలో పారితోషికం అందుకుంటున్నారన్నది తెలియరాలేదు. ప్రస్తుతం బ్రాండ్ ప్రమోషనింగ్ కోసం రూ.50 లక్షల నుంచి రూ.75 లక్షల మధ్య శ్రీలీల ఛార్జ్ చేస్తుండటంతో ఇది కూడా అదే స్థాయిలో లేదా ఆపైనా ఉండే అవకాశం ఉందని ట్రేడ్ వర్గాలు అంచనా వేస్తున్నాయి. యార్డ్లే నుంచి శ్రీలీల పారితోషికంగా ఎంత మొత్తం వసూలు చేస్తున్నారనే దానిపై త్వరలోనే మరిన్ని వివరాలు తెలిసే అవకాశం ఉంది.

## సినిమా

# చిరంజీవికి అలా.. బాలయ్యకు ఇలానా? అల్లు అరవింద్‌నే అడగండి..



మెగా ఫ్యామిలీ, అల్లు కుటుంబానికి మధ్య విభేదాలు తారాస్థాయికి చేరుకొన్నాయనే విషయాల గురించి మీడియాలో ఎక్కువగా చర్చ జరుగుతున్నది. ఈ రెండు కుటుంబాలు నర్మగర్భంగా మాట్లాడే తీరు ఆ వివాదాస్పద అంశానికి బలం చేకూరేలా కనిపిస్తుంటుంది. అయితే సాధారణ ప్రజలకు ఆ కుటుంబాల మధ్య గతంలో ఉన్న సఖ్యత, బంధాలు లేవనే అపోహ మాత్రం ఏర్పడింది. అయితే ఈ విషయాలపై రెండు కుటుంబాలకు ఆప్తుడైన తండేల్ నిర్మాత బన్నీ వాసు వెల్లడించిన వివరాల్లోకి వెళితే..

ఇటీవల కాలంలో అల్లు ఫ్యామిలీకి నందమూరి బాలకృష్ణ అత్యంత చేరువైనట్టు బయట వాళ్లకే కాకుండా సినిమా వర్గాలకు అనిపిస్తుంది. అయితే ఈ క్రమంలో బాలయ్యకు పద్మభూషణ్ అవార్డు రావడంపై అన్ని వర్గాల నుంచి స్పందన వ్యక్తమైంది. అయితే సినీ పరిశ్రమ ఈ సందర్భాన్ని పురస్కరించుకొని భారీ సమావేశాన్ని ఏర్పాటు చేసి.. ఆయనకు సన్మానం చేయాలనే ఆలోచనలో సినిమా పరిశ్రమ ఉందనే వార్త ఫిలిం నగర్‌లో చక్కర్లు కొడుతున్నది.


అయితే బన్నీ వాసును ఈ విషయంపై మెగాస్టార్ చిరంజీవికి పద్మభూషణ్ వస్తే ఎలాంటి సన్మానం చేయలేదు. మెగా హీరోలు, మెగా కుటుంబం పెద్దది అనే ఫీలింగ్ ఇండస్ట్రీలో ఉంది. ఆ సన్మాన కార్యక్రమాన్ని ఎందుకు నిర్వహించలేదని మీడియా అడిగిన ఓ ప్రశ్నకు ఆయన సరైన రీతిలో స్పందించారు.

పద్మ భూషణ్ అవార్డు అందుకొన్నందుకు చిరంజీవికి సన్మానం చేయకపోవడం.. బాలకృష్ణకు చేయాలనే ప్లాన్ చేయడం లాంటి విషయాలను అరవింద్ గారి లాంటి పెద్ద వాళ్లను అడిగితే బాగుంటుంది. అది చాలా పెద్ద విషయం. నా వయసుకు, నా స్థాయికి మాట్లాడే విషయం కాదు. అరవింద్ గారినే అడిగితే మంచింది. ఈ పరిస్థితుల్లో నేను ఏం మాట్లాడినా బాగుండదు. ఆ విషయం గురించి నేను మాట్లాడితే కరెక్ట్ కాదు అంటూ బన్నీ వాసు తప్పించుకొన్నారు.

నంద్యాల వివాదం తర్వాత నాకు, పవన్ కల్యాణ్‌కు మధ్య గ్యాప్ వచ్చిందనే విషయం సరికాదు. అందులో వాస్తవం లేదు. పవన్ కల్యాణ్ మెచ్యురిటీ లెవెల్స్ వేరేగా ఉంటాయి. ఆయన ఇలాంటి విషయాలను మనసులో పెట్టుకోని చూడరు. ఎవరు ఏం చేస్తున్నారు? ఎవరు ఎలాంటి వారు? అనేది ఆయనకు ఫుల్లుగా క్లారిటీ ఉంది. నా విషయంలో ఆయన బన్నీతో కలిపి చూడరు.పార్టీకి ఏం చేస్తున్నాను? పార్టీ కోసం ఎలా ఉంటున్నారనేది ఆయన చూస్తారు అని బన్నీ వాసు వివరణ ఇచ్చారు.

# మహేష్ బాబు వదిలేసిన 1800 కోట్ల సినిమా.. థియేటర్లు బద్దలయ్యేవి.. ఆ మూవీ ఏంటంటే?





సూపర్ స్టార్ మహేష్ బాబు ప్రస్తుతం ఇండియాస్ బిగ్గెస్ట్ డైరెక్టర్ ఎస్ఎస్ రాజమౌళి దర్శకత్వంలో నటిస్తున్న సంగతి తెలిసిందే. ప్రస్తుతం హైదరాబాద్ లోనే మూడవ షెడ్యూల్ జరుగుతోంది. చిత్రీకరణ విషయంలో మాత్రం జక్కన్న ఎస్. ఎస్. ఎం.బి 29 సినిమాను శరవేగంగా కొనసాగిస్తున్నారు. బాలీవుడ్ స్టార్ బ్యూటీ ప్రియాంక చోప్రా హీరోయిన్ గా నటిస్తున్న విషయం తెలిసిందే. మలయాళం సూపర్ స్టార్ పృథ్వీరాజ్ సుకుమారన్ కీలక పాత్రలో నటిస్తున్నారని తెలుస్తోంది. ఇదిలా ఉంటే మహేష్ బాబు చివరిగా గుంటూరు కారం చిత్రంతో ప్రేక్షకులను అలరించిన సంగతి తెలిసిందే. అది సూపర్ స్టార్ మహేష్ బాబు ఇప్పటివరకు రెగ్యులర్ క్యారెక్టర్లలోనే నటిస్తూ వచ్చారు. కానీ అభిమానులు మాత్రం ఆయనను పవర్ఫుల్ రోల్స్ లో చూడాలని ఎంతగానో ఆశిస్తున్నారు. ఈ క్రమంలోనే మహేష్ బాబు వదిలేసుకున్న 1870 కోట్ల సినిమా గురించి తాజాగా న్యూస్ బయటకు వచ్చింది. ఆ సినిమా చేసి ఉంటే మాత్రం మహేష్ బాబు ఇండియా ను షేక్ చేసే వారిని సినీ ప్రముఖులు అభిప్రాయపడుతున్నారు.

ఇంతకీ ఆ సినిమా ఏంటో తెలిస్తే అందరూ షాక్ అవ్వాల్సిందే. క్రియేటివ్ డైరెక్టర్ సుకుమార్, ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ కాంబినేషన్లో వచ్చిన పుష్ప చిత్రమే కావడం విశేషం. అయితే ఈ సినిమాకు మొదట హీరోగా మహేష్ బాబు అని అనుకున్నట్టుగా ఇప్పుడు తెలుస్తోంది. కానీ మహేష్ బాబు ఆ సినిమాలు వదులుకోవడంతో అల్లు అర్జున్ వద్దకు వెళ్లిందని ఫిల్మ్ సర్కిల్స్ లో గుసగుసలు నడుస్తున్నాయి. ఇక అల్లు అర్జున్ టెర్రిఫిక్ పెర్ఫార్మెన్స్ తో పుష్ప, పుష్ప 2 చిత్రాలు ఎంతటి సెన్సేషన్ క్రియేట్ చేశాయో ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు.

రీసెంట్ గా వచ్చిన పుష్ప 2 చిత్రం ఏకంగా బాక్సాఫీస్ రికార్డులను తిరగరాసింది. 1870 కోట్లు గ్రాస్ కలెక్ట్ చేసి ఇండియాలోనే హైయెస్ట్ గ్రాస్ కలెక్ట్ చేసిన రెండవ సినిమాగా రికార్డు సెట్ చేసింది. బాహుబలి 2 సాధించిన బాక్సాఫీస్ కలెక్షన్లు 1810 కోట్లను దాటేసి మరి ఈ రికార్డును సెట్ చేయడం సెన్సేషన్ గా మారింది. మన వైపు అల్లు అర్జున్ కు పుష్ప పాత్రలో నటించినందుకు ఏకంగా బెస్ట్ యాక్టర్ విభాగంలో నేషనల్ అవార్డు వరించిన సంగతి తెలిసిందే. ఇక నెక్ట్స్ పుష్ప 3 కూడా రాబోతుంది. ఆ పార్ట్ లో విజయ్ దేవరకొండ నటిస్తారని తెలుస్తోంది.

అయితే ఇంతటి సెన్సేషన్ క్రియేట్ చేసిన పుష్ప చిత్రాన్ని మహేష్ బాబు ఎందుకు వదులుకున్నారా అన్నది ఇప్పుడు మిలియన్ డాలర్ క్వశ్చన్ గా మారింది. అయితే పుష్ప చిత్రం ప్రారంభానికి ముందు మహేష్ బాబు ఇంట్లో వరుసగా విషాదాలు నెలకొనడం, గుంటూరు కారం చిత్రం తర్వాత ఎస్ఎస్ రాజమౌళి తో సినిమాకు కమిట్ అవ్వడమే కారణం అని తెలుస్తుంది. ఇక పుష్ప చిత్రమే కాదు, శంభాజీ మహారాజ్ జీవిత కథతో వచ్చిన చావా చిత్రాన్ని కూడా మహేష్ బాబు వదిలేసారంట. ఈ హిస్టారికల్ ఫిలిం లో మహేష్ బాబు నటించిన మాత్రం మరింత బీభత్సం సృష్టించే వారిని ఫ్యాన్స్ అభిప్రాయపడ్డారు. ఇలా తన ముందుకు వచ్చిన రెండు బ్లాక్ బస్టర్ మూవీస్ ను మహేష్ బాబు వదులుకోవడం ఆసక్తికరంగా మారింది. ఎస్. ఎస్. ఎం.బి 29 తో మాత్రం ఇండియన్ బాక్సాఫీస్ రికార్డులను చెల్లాచెదురు చేస్తారని ఫ్యాన్స్ నమ్ముతున్నారు. ఆ ప్రాజెక్టుకు మార్కెట్లోనూ భారీ డిమాండ్ ఉండింది.

# భైరవం మూవీ రివ్యూ అండ్ రేటింగ్

వీపురంలో జమీందార్ వంశానికి చెందిన గజపతి (మనోజ్ మంచు)కి గ్రామంలో పేరు ప్రతిష్టలు ఉన్నప్పటికీ..పేదరికం వెంటాడుతుంటుంది. గజపతికి తన ఊరిలోనే పెద్దరికాన్ని ప్రదర్శించే వరద (నారా రోహిత్), అనాథగా బతికే శ్రీను (బెల్లంకొండ శ్రీను) ప్రాణస్నేహితులుగా ఉంటారు. ఇదిలా ఉండగా, ఆ గ్రామంలోని ఆలయ ధర్మకర్తగా గజపతి నానమ్మ (జయసుధ) ఉంటారు. ఆలయ భూములు కాజేయడానికి మంత్రి (శరత్ లోహితస్య) పన్నాగం పన్నుతాడు.

అనాథ అయినప్పటికీ శ్రీనును కన్నబిడ్డగా ప్రజలు ఎందుకు చూస్తారు? శ్రీనుతో వెన్నెల (అదితి శంకర) లవ్ ట్రాక్ ఎలా సాగింది? గజపతిని భార్య నీలిమ (ఆనంది) ఎలా వేధించింది. భార్య ఒత్తిళ్లకు గజపతి తన మనసును ఎలా మార్చుకొన్నాడు. ప్రాణస్నేహితులుగా ఉండే గజపతి, వరద, శ్రీను మధ్య మంత్రి ఎలా చిచ్చు పెట్టారు. వరద స్నేహం కోసం ప్రాణాలిచ్చేంత ప్రేమ ఉన్న గజపతి తన స్నేహితులకు ఎందుకు ఎదురు తిరిగాడు? వరద, గజపతి, శ్రీను మధ్య విభేదాలు ఎలాంటి పరిస్థితులకు దారి తీశాయి? అనే ప్రశ్నలకు సమాధానమే భైరవం సినిమా కథ.

పోలీస్ ఇన్స్‌పెక్టర్ (సంపత్ రాజ్) తన ఉద్యోగానికి రాజీనామాను పై అధికారికి సమర్పించడంతో సినిమా హై నోట్‌లో మొదలవుతుంది. తన రాజీనామాకు కారణం చెప్పడం మొదలు పెట్టడంతో దేవీ పురంలో ముగ్గురు ప్రాణ స్నేహితుల కథను ఎమోషనల్‌గా దర్శకుడు ప్రారంభించాడు. ముగ్గురు హీరోల ఇంట్రడక్షన్, ఎలివేషన్స్‌ను బాగానే డిజైన్ చేశాడు. ఆ తర్వాత శ్రీను ప్రేమ కథ, వరద, గజపతి ఫ్యామిలీ మధ్య ఉండే అన్యోన్యతను, కథను ఎస్టాబ్లిష్ చేయడానికి కాస్త టైమ్ ఎక్కువగా తీసుకొన్నట్టు అనిపిస్తుంది. ఫస్టాఫ్‌ను రెగ్యులర్, రొటీన్ ఫార్మాట్‌తో నడిపించినప్పటికీ.. ఇంటర్వెల్ ముందు పవర్‌ఫుల్ ఎపిసోడ్‌తో తొలిభాగాన్ని ముగించి సెకండాఫ్‌పై ఆసక్తిని పెంచాడు.

అయితే ముగ్గురు హీరోల మధ్య ఎమోషన్స్, బాండింగ్‌ను బలంగా ఎస్టాబ్లిష్ చేయాల్సి ఉన్నప్పటికీ.. ఆ దిశగా ప్రయత్నం సరిగా చేయలేదనే ఫీలింగ్ కలుగుతుంది. భావోద్వేగంతో చెప్పాల్సిన సన్నివేశాల్లో యాక్షన్ నింపడం వల్ల సినిమాలో సోల్ కాస్త మిస్ అయిందనిపిస్తుంది. ఇలాంటి లోపాలు ఉన్నప్పటికీ.. మామిడితోట సీన్ నుంచి మూవీలో సన్నివేశాలు నెక్ట్స్ రేంజ్‌లోకి వెళ్తాయి. క్లైమాక్స్ సన్నివేశాలను చిత్రీకరించిన తీరు విజయ్ కనకమేడల ప్రతిభ ఎంతో తెలుస్తుంది. సెకండాఫ్‌ను ఇంకాస్త బెటర్‌గా డిజైన్ చేయాల్సిందనే ఫీలింగ్ కలుగుతుంది. నటీనటుల ఫెర్ఫార్మెన్స్ విషయానికి వస్తే.. బెల్లంకొండ శ్రీనివాస్ ఈ సినిమాకు బ్యాక్ బోన్‌గా నిలిచాడు. సినిమాలోని ఎమోషనల్ కంటెంట్‌ను తన పాత్ర ద్వారా బాగా ఎలివేట్ చేశాడు. నటుడిగా మరింత మెచ్యూరిటీని చూపించాడు. ప్రీ క్లైమాక్స్ నుంచి క్లైమాక్స్ సన్నివేశాల్లో తనలోని నట విశ్వరూపాన్ని చూపించే ప్రయత్నం చేశాడు. నారా రోహిత్, మనోజ్‌తో పాత్రలతో మమేకమై మంచి బాండింగ్‌ను ఆన్ స్క్రీన్‌పై ఎలివేట్ చేశాడు. ఇక మనోజ్ మంచు నటుడిగా మరో రేంజ్ పెర్ఫార్మెన్స్ చేశాడు. కాస్త విరామం తీసుకొన్నప్పటికీ.. సూపర్ క్యారెక్టర్‌తో రీ ఎంట్రీతో అదరగొట్టాడు. ఇండస్ట్రీలో తన టైమ్ స్టార్ట్ అయిందని గజపతి పాత్ర ద్వారా చాటి చెప్పాడు. నారా రోహిత్ విషయానికి వస్తే.. వరద పాత్రలో హుందాగా కనిపించాడు. తన పాత్రకు ఎంత ఎమోషన్ కావాలి? ఎంత యాక్షన్ కావాలో అంతే సమతుల్యాన్ని పాటించి సటిల్‌గా స్క్రీన్ పై కనిపించాడు. ఇక నాన్నమ్మగా జయసుధ పాత్ర అంతంత మాత్రమేగానే ఉన్నప్పటికీ.. స్క్రీన్ మీద కనిపించినంత సేపు ఆమె ప్రజెన్స్ బాగుంది. ఈ సినిమా కథను నడిపించే పాత్రలో నీలిమగా ఆనంది నటన బాగుంది. కేవలం గ్లామర్ పరంగానే కాకుండా ఆనంది పాత్రల స్వరూపాన్ని, సినిమా కథ దిశను మార్చే పాత్రలో ఒదిగిపోయింది. ఇక నారా రోహిత్ భార్య పాత్రలో పూర్ణిమగా దివ్య పిళ్లై ఎమోషనల్ కంటెంట్‌ను సినిమాకు అందించే విధంగా పెర్ఫార్మ్ చేశారు. వెన్నెల కిషోర్ కామెడీ పెద్దగా వర్క్ కాలేదు. సంపత్ రాజ్, శరత్, అజయ్, ఇతర పాత్రలు సినిమాలో గుర్తుంచుకొనే పాత్రల్లో కనిపించారు.

టెక్నికల్ అంశాల విషయానికి వస్తే.. ఈ సినిమాకు శ్రీ చరణ్ పాకాల మ్యూజిక్ ప్రధానమైన బలంగా మారింది. బ్యాక్ గ్రౌండ్ స్కోర్‌తోనే కాకుండా హీరోల ఇంట్రడక్షన్ సాంగ్ సంక్రాతి పాట, అలాగే వెన్నెల, గిచ్చు గిచ్చు సాంగ్ ఆడియో పరంగా ఫుల్ జోష్‌ను కలిగిస్తే.. తెర మీద అదే జోష్‌ను చూపించారు. ఇక ఈ సినిమాలో మంచి మాస్ యాక్షన్ ఎపిసోడ్స్ ఉన్నాయి. వాటితో గ్రామంలోని వాతవరణాన్ని హరి కె వేదాంతం చక్కగా, చాలా సహజంగా చిత్రీకరించాడు. కేకే రాధామోహన్ ఈ మూవీని రాజీ లేకుండా మంచి క్వాలిటీతో సినిమాను అందించారు. ప్రొడక్షన్ వాల్యూస్ హై స్టాండర్డ్‌లో ఉన్నాయి. కంటెంట్‌పై మరింత దృష్టిపెట్టి ఉంటే బెస్ట్ మాస్ యాక్షన్ మూవీ అయి ఉండేదనిపిస్తుంది. తమిళంలో సూపర్ హిట్ అయిన గరుడన్ సినిమాకు భైరవం రీమేక్. ఈ సినిమాలో అన్ని రకాలు ఎమోషన్స్ ఉంటాయి. కొన్ని చోట్ల భావోద్వేగాలు లోపించాయి. యాక్షన్ పార్ట్ సినిమా ఫ్లేవర్‌ను మార్చేసింది. పాటల బాగున్నప్పటికీ వాటి ప్లేస్‌మెంట్ సరిగా లేకపోవడం వల్ల మంచి ఫ్లోలో వెలుతున్న స్టోరికి బ్రేకులు వేశాయా? అనిపిస్తుంది. ఈ సినిమా పక్కా మాస్ ఎంటర్‌టైనర్. బెల్లంకొండ శ్రీను, నారా రోహిత్, మనోజ్ మంచు ఫెర్ఫార్మెన్స్ ఈ సినిమాకు హైలెట్. కథ పరంగా పాత కథే.. కాకపోతే డిఫరెంట్‌గా చేయాలన్న ప్రయత్నం కొంత ట్రాక్ తప్పింది. టోటల్‌గా ఈ సినిమాను థియేటర్‌లో ఓసారి చూసేయొచ్చు అనేది నా అభిప్రాయం.




PRINTED, PUBLISHED & and OWNED by T VIJAYANAND, And PRINTED at M/S JBN PUBLICATIONS, # 2/381-A - RAGITHOTA PALEM, Near SHALOM CHURCH, Tadipatri - 515411 Anantapuram District, Andra Pradesh. Published at M/S JBN PUBLICATIONS, # 2/381-A, RAGITHOTA PALEM, Near SHALOM CHURCH, Tadipatri - 515411 Anantapuram District, Andra Pradesh. PIN - 515411. Editor T VIJAYANAND, RNI NO: APTEL/2015/72694. Cell : 8886090199. E-mail ID : ananthaprabha@gmail.com